## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.21.08.2018.**

## వేరు వేరు దొంగతనాలకు పాల్పడిన కేసులో నిందితునికి జైలు శిక్ష మరియు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని అజిత్ సింగ్ నగర్ మరియు భవానీపర్ధిదిరం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెంబర్స్.118/2018 మరియు 150/2017 సెక్షన్ 379 ఐ.పి.సి** కేసులో నిందితుడైన తెలంగాణా రాష్ట్రం, కోదాడకు చెందిన గుండపునేని సందీప్(26)కు ఈ రోజు అనగా ది.21.08.2018న చీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు రెండు కేసులకు కలపి మూడు నెలల 24 రోజుల జైలు శిక్ష మరియు రూ.500 జరిమాన విధించడం జరిగింది.

విచారణలో...అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌కు సంబందించిన కేసులో, పైపుల రోడ్డుకు చెందిన సోమల్‌రాజు రమేష్‌రాజు అను అతనికి సంబందిచిన కాంక్రీట్ మిషన్‌ను ది.02.03.2018వ తేది రాత్రి 6 గంటలకు దేవీనగర్ ఎనిమిదవ లైనులో పెట్టి తిరిగి మరుసటిరోజు ఉదయం 9 గంటలకు సదరు కాంక్రీట్ మిషన్ వద్దకు వచ్చి చూడగా దానికి డ్రైవర్ వెనుక సీటులో ఉండవలసిన డి.ఆర్.ఓ ప్రింటర్ మీటర్‌ను పై నిందితుడు రాత్రి సమయంలో దొంగిలించడం జరిగింది.

భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు సంబందించిన కేసులో, హెచ్.బి కాలనీకి చెందిన జొన్నల గడ్డ కామేష్ కుమార్(47) భవానీపుంలో కుమారి స్టీల్ షాపును నడుపు తుండగా ది.9.03.2017వ తేది ఉదయం 7 గంటలకు 260 కేజీల ఐరన్ అమ్మగా దానికి సంబదించిన ఐరన్‌ను షాపు బయట పెట్టగా దానిని తీసుకుని వెళ్ళుటకు ది.10.03.2017వ తేది ఉదయం 3.00 గంటలకు ఆటో డ్రైవర్ షాపు వద్దకు వెళ్ళగా పై నిందితుడు సదరు 260 కేజీల ఐరన్‌ను దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో భాదితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు అజిత్‌సింగ్ నగర్ మరియు భవానీపురం పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదు చేసి, సిసిఎస్ పోలీసు వారికి పంపగా సిసిఎస్ ఎస్.ఐ శ్రీ కె.శ్రీనివాస్ గారు దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన తెలంగాణా రాష్ట్రం, కోదాడకు చెందిన గుండపునేని సందీప్(26)పై కేసు నిరూపించ బడటంతో, ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ భూపాల్ రెడ్డి గారు, ఈ రోజు అనగా ది.21.08.2018న నిందితునకు మూడు నెలల 24 రోజులు జైలు శిక్ష మరియు రూ,500 జరిమాన విధించడం జరిగింది.

---xx---